తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
11 జూలై 2026
పేజీలు - 8

# ప్రకృతికి నిలయం..మన ఆదిలాబాద్

- పచ్చని అడవులు.. పరవళ్లు తొక్కే జలపాతాలు..
- గిరిజన సంస్కృతికి చిరునామా మన ఆదిలాబాద్..
- ప్రకృతి సోయగాలకు , పర్యాటకుల స్వర్గధామంగా పేరుగాంచిన జిల్లా ఆదిలాబాద్



**గుడిహత్నూర్, జులై 10 (జనం సాక్షి) :** తెలంగాణ ఉత్తర అంచున విరాజిల్లుతున్న ఆదిలాబాద్ జిల్లా ప్రకృతి సోయగాలకు నిలయంగా, పర్యాటకుల స్వర్గధామంగా పేరు గాంచింది. పచ్చని అడవులు, గలగల పారే నదులు, ఎత్తైన కొండలు, అద్భుత జలపాతాలు, అరుదైన వన్యప్రాణులు, గిరిజన సంస్కృతి కలగలిసి ఈ జిల్లాను ప్రత్యేకంగా నిలబెట్టాయి. అందుకే ఆదిలాబాద్‌ను 'ప్రకృతికి నిలయం'గా అభివర్ణిస్తారు. జిల్లాలోని విస్తారమైన అడవులు పర్యావరణ సమతుల్యతకు అండగా నిలుస్తున్నాయి. టేకు, వెదురు, ఇప్ప, తునికి వంటి విలువైన వృక్షజాలం ఈ అడవుల సంపద. వర్షాకాలంలో ఈ అడవులు పచ్చని దుప్పటి కప్పుకున్నట్లు కనిపిస్తూ సందర్శకులను మంత్రముగ్ధులను చేస్తాయి. కుంటాల, పొచ్చెర, గాయత్రి జలపాతాలు ఆదిలాబాద్ అందానికి మరింత వన్నె తెస్తున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ జలపాతాల అందాలు కనువిందు చేస్తాయి. గోదావరి, ప్రాణహిత, పెన్‌గంగా వంటి నదులు జిల్లాకు జీవనాడులుగా నిలిచి వ్యవసాయానికి, తాగునీటి అవసరాలకు ఆధారంగా ఉన్నాయి. వన్యప్రాణుల సంరక్షణలో కూడా ఆదిలాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. కవాల్ టైగర్ రిజర్వ్‌లో పులులు, చిరుతలు, ఎలుగుబంట్లు, జింకలు, అడవి దున్నలు, అనేక రకాల పక్షులు సంచరిస్తూ జీవ వైవిధ్యాన్ని మిగతా 10లో..







సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో

## సర్పంచ్‌ల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**నర్సంపేట, జూలై 10(జనంసాక్షి) :** గ్రామపంచాయతీలలో సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళిక .జిపిడిపి ను సమర్థవంతంగా రూపొందించి అమలు చేయడంలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. నర్సంపేటలో సిటిజన్ క్లబ్ లో శుక్రవారం గ్రామపంచాయతీ-సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతలను గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామాభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమగ్ర ఓటరు ఇంటింటి సర్వే లో సర్పంచ్ లు ముందుగా మీరు ఓటరు ఫారం నమోదు చేసి డిజిటల్సిజేషన్ చేయించుకోవాలని ,తద్వారా ప్రజల సందేహాలను కూడా నివృత్తి చేయగలరని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు రానున్న వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రభుత్వం సూచనలు మిగతా 10లో..



## విద్యాసంస్థల బంద్ విజయవంతం

- పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

**నిర్మల్ టౌన్ , జూలై 10,( జనంసాక్షి) :** నిర్మల్ జిల్లాలో వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు బంద్‌కు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ, ఏ ఐ ఎస్ ఎఫ్,పీడీఎస్ యు , నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా మిగతా 10లో..

## బాధ్యతాయుతంగా 'ఎస్ఐఆర్' నిర్వహించాలి

- ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్) డిజిటలైజేషన్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**డోర్నకల్ జూలై 10 (జనం సాక్షి) :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్) డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ , డిజిటలైజేషన్ నిర్వహిస్తున్న సిబ్బందితో జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి, ఫారాల స్వీకరణ శాతం, డేటా నమోదు పురోగతి, ఎదురవుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని, కార్యాలయానికి వచ్చే ప్రతి ఓటరుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ఆన్లైన్ డిజిటలైజేషన్, డేటానమోదు తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా బాధ్యతాయుతంగా, నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని ఓటర్ల జాబితా ప్రకారం ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని, పంపిణీ చేసిన ఫారాలను నిర్ణీత గడువులోగా తిరిగి సేకరించి వాటిలో పొందుపరిచిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు. ఓటర్లు సమర్పించిన ప్రతి ఫారంలోని వివరాలు అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, పేర్లు, చిరునామాలు, వయస్సు, కుటుంబ వివరాలు, గుర్తింపు పత్రాలకు సంబంధించిన సమాచారం వంటి అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కచ్చితత్వంతో పని చేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధృవీకరించిన తరువాతే ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఓటరుకు సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టం చేసిన కలెక్టర్, ఎవరు ఈప్రక్రియకు దూరం కాకుండా గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించాలని, వృద్ధులు, దివ్యాంగులకు, నిరుపేదలు, దూర ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ప్రత్యేక సహకారం అందించి వారి ఫారాలను సకాలంలో స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో నాణ్యతతో పాటు వేగం కూడా ముఖ్యమని, ప్రతిరోజూ పనుల పురోగతిని సమీక్షిస్తూ పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. తనిఖీ లో కలెక్టర్ వెంట డోర్నకల్ ఎమ్మార్వో రాఘవ రెడ్డి, ఎం.పి.డి.ఓ వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి , బి.ఎల్.ఓ లు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆనందోత్సాహలతో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

## రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్



**గూడూరు,జులై10(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని గూడూరు మెజార్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అన్నారు.మానుకోట శాసనసభ్యులు మురళీ నాయక్ చొరవతో శుక్రవారం గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చెంద్రుగూడెం గ్రామానికి చెందిన అక్కినపల్లి కరుణ-ప్రభాకర్ నూతన గృహ ప్రారంభోత్సవానికి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈసందర్బంగా సర్పంచ్ మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లలో లబ్ధిదారులు ఆనందోత్సాహల మధ్య కుటుంబ సభ్యులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి నూతన గృహాల్లోకి అడుగుపెట్టాడం శుభ పరిణామమని అన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.లబ్ధిదారులు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్లను సంరక్షించుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే మురళీ నాయక్ చొరవతో గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని లబ్దిదారులకు, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు వచ్చే విధంగా బాధ్యత తీసుకుంటానని తెలిపారు.అనంతరం సర్పంచ్ దంపతులతో పాటు, కాంగ్రెస్ నాయకులకు నూతన వస్త్రాలను అందజేశారు.లాబ్ధిదారులు సొంత ఇంటిలోకి ప్రవేశించడం తమ జీవితంలో మరపురాని ఘట్టమని హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### కిరాణం షాపు ప్రారంభోత్సవంలో....

గూడూరు మండల కేంద్రానికి చెందిన ఇండ్ల నరేష్ ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన నూతన కిరాణా షాపును శుక్రవారం సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ హాజరై కొబ్బరి కాయలు కొట్టి షాపును ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి రసూల్,టౌన్ కార్యదర్శి సూర శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్,చాంద్ పాషా, ఎలమందల శ్రీను, పంజరబోయిన శ్రీను, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు వేగంగా సేవలు అందించాలి: తహశీల్దార్ శ్రీదేవి



**కుబీర్, జూలై 10, (జనంసాక్షి):** కుబీర్ మండలంలోని పాంగ్ర గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను కుబీర్ మండల తహశీల్దార్ శ్రీదేవి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న డిజిటలైజేషన్ నమోదు పనులను, రికార్డులను ఆమె క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ... ఓటరు నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వేగంగా సేవలు అందించడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఓటర్లకు ఎలాంటి సాంకేతిక లేదా ఇతర ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా,మరింత సమర్థవంతంగా, వేగవంతంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. గ్రామస్థులు, ఓటర్లు సైతం అధికారులకు సహకరించి ఈ డిజిటలైజేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు,ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించాలి



**బోథ్, జూలై 10(జనంసాక్షి)** గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేయాలని బోథ్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,మాజీ మంత్రి జోగు రామన్నను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్లో భాగంగా బోథ్ మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను నిర్మించే దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా కృషి చేయాలన్నారు.దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు స్వామి, మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,బోథ్ పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్,విడిసి చైర్మన్ పోతన్న,మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, అడ్వకేట్ ప పశీద్రం శంకర్, సర్పంచ్ లు రాజు రెడ్డి, రూప్చంద్, రాజేందర్, కిట్టు, సీనియర్ నాయకులు సంజీవ్, ఇఫ్తేకర్,రమణ రెడ్డి, గంగమల్లు,రవి,రాము, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యాలయాల నిర్మాణానికి స్థల పరిశీలన



**బోథ్,జూలై 10(జనంసాక్షి)** ఇటీవల సొనల మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ ఎంపీడీవో నూతన కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు అయిన విషయం తెలిసిందే..శుక్రవారం తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీఓ రత్నాకర్ రావు తో కలసి మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.అనంతరం శిథిలావస్థలో ఉన్న ఉన్న పశు వైద్యశాలయందు నూతన కార్యాలయాలు నిర్మించుటకై గ్రామ నాయకులు ప్రజలు అంగీకరించడం జరిగినట్లు వెంటనే జిల్లా కలెక్టర్ కు వెంటనే సిఫారసులు పంపాలని తహసిల్దార్ ను కోరారు. రాబోయే రోజుల్లో పోలీస్ స్టేషన్,పాఠశాలల,కళాశాలల ఏర్పాటు కోసం గ్రామ ప్రజలు అందరూ సహకరించి మన మండల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజుల పోతన్న, బిజెపి మండల అధ్యక్షులు బోరె రవి, సొనల సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోశెట్టి ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు రమేష్, హరీష్, నాయకులు అభిలాష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సదానందం , భీమ్ రావ్, హరి సింగ్, కన్నా తదితరులు పాల్గొన్నారు

# పంట మార్పిడిపై రైతులకు అవగాహన సదస్సు

## జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాస్ నాయక్



**గూడూరు,జులై10(జనంసాక్షి):** రైతులు పంట మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగిబడులతో పాటు ఆదాయం పెరుగుందని మానుకోట సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాస్ నాయక్ అన్నారు.శుక్రవారం గూడూరు మండలంలోని దామరవంచ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలు,పంట మార్పిడి విధానాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ నాయక్ హాజరై మాట్లాడారు.ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను కందులు,జొన్నలు,పెసర్లు,మినుములు,అయిల్ ఫామ్,బొబ్బర్లు పంటను ఎంపిక చేసుకోవాలని,శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు.అలాగే పంట మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు దిగుబడులు,ఆదాయం పెరుగుతాయని వివరించారు. మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మలిక్ రైతులకు ప్రభుత్వ సూచనలు, వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలు,వర్షాభావ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సమగ్ర పంట నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి చందన,గ్రామ సర్పంచ్ సనుప సుజాత సుదర్శన్,రైతులు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# నవార్ హ్యాండ్లూమ్స్ వీవర్స్ సొసైటీ చైర్మన్‌గా మెరుగు సంపత్



**చిట్యాల, జులై 10( జనం సాక్షి):** మండల కేంద్రంలోని చల్లగారిగే గ్రామంలో నవార్ హ్యాండ్లూమ్స్ వివర్స్ నూతన చైర్మన్గా మెరుగు సంపత్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జిల్లా సహకార శాఖ ఎన్నికల అధికారి ఎం రాణి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో మొత్తం 9 మంది ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అందులో ఇద్దరు మహిళలు ఏడుగురు ఓపెన్ క్యాటగిరి అభ్యర్థులు ఎన్నికయ్యారు. చైర్మన్గా మెరుగు సంపత్ కుమార్, ఉపాధ్యక్షుడిగా మెరుగు సమ్మయ్య, కార్యదర్శిగా సామల రాజేందర్, కోశాధికారిగ దుబాసి నరసయ్య లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులకు ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం నూతన చైర్మన్ మెరుగు సంపత్ కుమార్ మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం, నేత కార్మికుల ఆర్థిక అభివృద్ధి కోసం పాలక పాలకవర్గ సభ్యులందరితో కలిసి పారదర్శకంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు రాజోలు విద్యార్థులు



**కురవి,జూలై 10(జనం సాక్షి):** రాష్ట్ర స్థాయి ఆట్యా పాట్యా పోటీలకు రాజోలు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాలు దామోదర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట లో ఈ నెల 11, 12న తేదీలలో ఆట్యా పాట్యా అసోసియేషన్ వారి అధ్వర్యంలో జరుగనున్న - సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలకు జెడ్పీహెచెస్ రాజోల్ విద్యార్థులు ఆరుగురు ఎంపిక అయ్యారన్నారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొన్న నాయిడి వంశీ, కేదాసు తిరణ్ తేజ్, బస్వ మణిచరణ్, కుర్రి అనిల్, ఎడెల్లి సిద్దార్థ, మాలోత్ శరత్ ఎంపికైనట్లు పాఠశాల 'ఫిజికల్ డైరక్టర్ పి. కాశీనాథ్ తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాంయ బృందం మోహన్, రాజేశ్వరి, కిషన్, రజనీరాణి, నరేష్, కిరణ్, భవాని, ప్రభాకర్, ఓం ప్రకాశ్, సతీష్‌లు అభినందనలు తెలిపారు.

## ప్రతి ఓటరు ప్రజాస్వామ్య కాపలాదారుడే

- అదనపు కలెక్టర్ అనిల్ కుమార్
- ఆరోగ్య మిత్ర ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై జిల్లా వ్యాప్త అవగాహన కార్యక్రమం.



**మహబూబాబాద్,జూలై 10(జనం సాక్షి):** ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరు కాపలాదారుడేనని, ఓటు వేయడం ప్రతి పౌరుడి హక్కు అని, అందుకై ఓటర్ లిస్టులో పేరు సరిగా ఉండటం చాలా ముఖ్యమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ అన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) పై అవగాహన కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ పై డా।। పరికిపండ్ల అశోక్ సామాన్య పౌరునికి అర్థమయ్యే రీతిలో ఎన్యుమరేషన్ ఫారం వివరాలను అప్డేట్ చేయడాన్ని సవివరంగా తెలియజేశారన్నారు. డా।। అశోక్ మాట్లాడుతూ పట్టణాలలోని స్లమ్ ఏరియాలలో మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎస్ ఐ ఆర్ అప్డేట్ పై అవగాహన కల్పించి ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గుట్టయ్య , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటితో పేదింటి కల సాకారం

**ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్**



**చెన్నారావుపేట, జూలై 10 ( జనం సాక్షి):** ఇందిరమ్మ ఇంటితో పేదింటి కల సాకారం అవుతుందని ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఖాదర్ పేట గ్రామంలో అరిగెల మాధవి శివకుమార్ ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోసి నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. 5 లక్షలను విడుతల వారిగా అందుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెండ్లి ఐలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంతల రాజు, పెండ్లి రాజేందర్, పెండ్లి కొమురెల్లి, మల్లయ్య, అరిగెల కుమార్, స్వామి, బండి ఉపేందర్, పెండ్లి చిన్న మల్లయ్య, అరిగెల నారాయణ, రమ, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ డీఎంహెచ్ఓగా డాక్టర్ ఏ.అప్పయ్య



**హనుమకొండ ప్రతినిధి, జూలై 10 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ ఏ.అప్పయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓగా జాయిన్ అయిన ఆయనను హనుమకొండ డిఎంహెచ్ఓ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని , మర్యాదపూర్వకంగా కలిశారు..జిల్లా ప్రజలకు మెరుగైనవైద్య సేవలు అందించాలని వారు సూచించారు.

## జప్తు చేసిన ద్విచక్ర వాహనాలను రుజువైన పత్రాలను అందజేసి తీసుకెళ్లండి

**పిట్టల వెంకన్న ట్రాఫిక్ ఎస్హెచ్ఓ-కాజీపేట**






**కాజీపేట జూలై:10(జనం సాక్షి)** కాజీపేట, వరంగల్ మరియు హన్మకొండ పట్టణ ప్రాంత ప్రజలకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు కరోనా నుండి వివిధ కారణాలతో జప్తు చేయబడినటువంటి ద్విచక్ర వాహనదారుల యజమానులకు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మీ యొక్క ద్విచక్ర వాహనాలు ఏదైనా చిన్న చిన్న కారణాలతో జప్తు చేసి పోలీస్ స్టేషన్ నందు ఉంచిన యెడల, అట్టి వాహనాలకు సంబంధించిన సరియైన పత్రాలు చూపించి తీసుకొని . వెళ్లాలని ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ పిట్టల వెంకన్న . అన్నారు పత్రిక ప్రకటన చేస్తూ ఒకవేళ డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని మరియు పెండింగ్ చలాన్లు వంటి కేసులు పెండింగ్లో ఉన్నట్లయితే అట్టి కేసులను త్వరితగతిన పరిష్కరించుకొని మీ యొక్క వాహనాలను తీసుకొనివెళ్లగలరని తెలియజేస్తూ కావున వరంగల్ ట్రై సిటీస్ పట్టణ ప్రజలు ఇట్టి విషయాన్ని గుర్తుంచుకొని , ఈ అవకాశాన్ని ద్విచక్ర వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము.

## బాధితులకు భరోసా కల్పించడమే లక్ష్యం

- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- పాఠశాల స్థాయిలోనే పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలి
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్




**మహబూబాబాద్ బ్యూరో, జూలై 10 (జనం సాక్షి):** బాధితులకు సత్వర న్యాయం, రక్షణ, పునరావాసం కల్పించడంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో అన్ని శాఖల అధికారులు, వివిధ ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో కలిసి నిర్వహించిన భరోసా సమన్వయ సమావేశంలో పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, బాధితులకు న్యాయ, వైద్య, మానసిక పరామర్శ, రక్షణ సేవలు అందించడంలో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను అధికారులను అడిగి తెలుసుకుని, సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పిల్లలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాల నివారణకు పాఠశాల స్థాయిలోనే పోక్సో చట్టంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి తమ హక్కులు, రక్షణ చట్టాలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. భరోసా కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడికి ప్రభుత్వం అండగా ఉందనే విశ్వాసం కలిగేలా అన్ని శాఖలు పరస్పర సహకారంతో పని చేయాలని, మహిళలు, చిన్నారుల భద్రత, సంక్షేమం విషయంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం అందుతుందని,ప్రతి శాఖ ఒకరికొకరు సహకరిస్తూ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు . అలాగే సమాజంలో శాశ్వత మార్పు కోసం పాఠశాల స్థాయిలోనే పిల్లలకు పోక్సో చట్టాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి , డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్య నారాయణ మూర్తి , జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ గవర్నమెంట్ హాస్పిటల్ డా.శ్రీనివాస్ , బాల రక్షక్ భవన్ కోఆర్డినేటర్ చైతన్య , డి.ఎల్.ఎస్.ఏ అడ్వకేట్ రాజ్ కృష్ణ, భరోసా కేంద్రం, సఖీ కేంద్రం, షీ – టీమ్స్ మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలకు దిశ నిర్దేశం

- బూత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి.
- సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి.
- మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు.



**గూడూరు,జూలై10(జనంసాక్షి ):** భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు అన్నారు. శు క్రవారం గూడూరు మండలంలోని గుండెంగ గ్రామంలో బూత్ అధ్యక్షులతో పాటు కార్యకర్తల సమావేశం జరిగినది. ఈసమావేశానికి మండల అధ్యక్షులు రాస మల్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు.గూడూరు మండలంలో బూత్ వ్యవస్థ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త చురుకుగా పని చేయాలనీ,ఆలా చేసినప్పుడే పార్టీ బలపడుతుందని అన్నారు. కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేస్తేనే పార్టీ బలోపేతమై రాబోయే ఎన్నికల్లో మనుకోట గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని కార్యకర్తలు గెలుపు కోసం కార్యకర్తల దిశ నిర్దేశం చేశారు.

### సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి...

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఓటర్ ఓటుహక్కు కలిగి ఉండేటట్లు బిఎల్ఓలు చర్యలు తీసుకోవాలని,మండలంలోని బిఎల్ఓలకు బీజేపీ పార్టీ తరపున బిఎల్ఏలు కూడా సహాయ సహకారాలు అందిస్తున్నారని,సర్ కార్యక్రమాన్ని వేగవంతం చేసి ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండెంగ గ్రామ ఇన్చార్జ్ వాంకుడోత్ శ్రీనివాస్,బీజేపీ వార్డు సభ్యులు బానోతు అరవింద్,బీజేపి సీనియర్ నాయకులు బానోతు భాస్కర్ నాయక్,వాంకుడోత్ మైబు శ్రీనివాస్, అయోధ్యపురం ఉప సర్పంచ్ బూరుగు సాయి, బూత్ అధ్యక్షులు జాటోత్ శ్రీధర్,తేజావత్ శ్రీకాంత్,బానోత్ రాకేష్,పెద్ద ఎత్తున కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న మురుకు నీటి కాలువలు

- రోడ్లపైనే దర్శనమిస్తున్న మురికి నీటి కాలం నుంచి తొలగించిన చెత్త
- కానరాని పారిశుద్ధ్య కార్యక్రమాలు.



**భీమిని జూలై 10. జనం సాక్షి** పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారుతుంది. గ్రామపంచాయతీలో ఏ రోడ్డుపై చూసిన మురికినీటి కాలువల నుండి తొలగించిన చెత్త రోడ్లకు ఇరువైపులా దర్శనమిస్తోంది. ఓవైపు నిండిపోయిన మురికినీటి కాలువలు కాంపును వెదజల్లుతున్నాయి. ఇంత జరుగుతున్న పంచాయతీ అధికారులు స్థానిక నాయకులు పారిశుద్ధ సిబ్బంది ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో గ్రామంలో అసలు పంచాయతీ వ్యవస్థ ఉందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. స్వచ్ఛ తెలంగాణ స్వచ్ఛ భారత్ అని ఓవైపు అధికారులు ఆదేశాలిస్తున్న వాటిని తుంగలో తొక్కుతున్న సంబంధిత పంచాయతీ సిబ్బంది పారిశుద్ధంపై అశ్రద్ధ వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను బేకాతరూ చేస్తూ హిస్టారికన వ్యవహరిస్తున్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం కేంద్రం విడుదల చేస్తున్న నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులను అందిస్తోంది ఈ నిధులన్నీ ఎక్కడికి వెళుతున్నాయి అసలు గ్రామపంచాయతీలో పాలన ఉందా ఎందుకు స్తంభించిపోయింది అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. భీమిని గ్రామపంచాయతీలో జగ్గయ్యపేట మామిడిగూడ గ్రామాలతో పంచాయతీ ఏర్పడింది మండల కేంద్రం గ్రామపంచాయతీ అయిన భీమిని లోనే ఈ పరిస్థితి నెలకొని ఉంటే మామిడిగూడా జగ్గయ్యపేట గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. మరి వచ్చిన నిధులు అధికారుల జేబులోకి వెళ్తున్నాయా లేకుంటే నాయకుల జేబులోకి వెళ్తున్నాయా అనేది ప్రశ్నార్థకం. ఓవైపు గ్రామపంచాయతీలో సక్రమమైన మురికినీటి కాలువలు లేక ఇళ్లలో నీరంతా రోడ్డుపైనే ప్రవహిస్తూ ప్రజలు అవస్థలు పడుతున్నారు కానీ గ్రామపంచాయతీ సిబ్బంది మాత్రం ఇసుమంత కూడా స్పందించిన దాఖలాలు లేవు. పారిశుద్ధం పరిస్థితి ఇలా ఉండగా ఇళ్లలోని తడి పొడి చెత్తను సెగ్రికేషన్ షెడ్లకు డంపింగ్ యార్డ్కు తరలించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు వాటి ద్వారా కంపోస్ట్ ఏరులను తయారుచేసి రైతులకు తక్కువ ధరకు అందించి గ్రామపంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని అప్పటి కెసిఆర్ ప్రభుత్వం వీటిని నెలకొల్పింది కానీ ప్రస్తుత ప్రభుత్వం వీటిపై శ్రద్ధ చూపకపోవడంతో సగ్రిగేషన్ షెడ్లు డంపింగ్ యార్లు నిరుపయోగంగా ఉన్నాయి ఇళ్లలోని చెత్త ఎక్కడికక్కడే రోడ్ల పైన ఖాళీ ప్రదేశాల్లో దర్శనమిస్తోంది. ఇదిలా ఉండగా మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న అధికారులు మిషన్ భగీరథ నీరు ఏ సమయంలో విడుదలవుతోంది ఎప్పుడు వస్తుందని సమాచారం లేకుండానే అర్ధరాత్రి అపరాత్ర లేకుండా నీటిని విడుదల చేస్తున్నారు దీంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీలో పాలన అస్తవ్యస్తంగా తయారైంది. ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది ఏముందిలే అనే రీతిలో వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో రోగాలు ప్రబలి ప్రజలు రోగగ్రస్తుల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి సంబంధిత ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి పారిశుద్ధంతోపాటు మురుగునీటి కాలువల నిర్మాణం డంపింగ్ యార్డు సెగ్రికేషన్ ఉపయోగాలకు తేవాలని పంచాయతీ ప్రజలు అంటున్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- 2.26 కోట్ల సీసీ రోడ్ల ప్రారంభం



**చిట్యాల, జులై 10( జనం సాక్షి):** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చెందిన నియోజకవర్గల సరసన ముందంజలో ఉంచుతానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఏలేటి రామయ్యపల్లి, జడల పేట,బౌసింగ్ పల్లి,నైన్ పాక,అందుకు తండా,కాల్వపల్లి, వోడితెల గ్రామాలలో రూ 2.26 కోట్ల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో విద్య వైద్యం మౌలిక సదుపాయాలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ముందు వరుసలో నిలిపేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి తిరుపతి రెడ్డి, గూట్ల తిరుపతి, ముకిరాల మధువంశికృష్ణ, కట్కూరి నరేందర్, బుర్ర శ్రీనివాస్, నల్ల రాజిరెడ్డి, ఆకుల సుధాకర్, దూదిపాల బుచ్చిరెడ్డి, మేరుగు సంపత్ కుమార్, ఎంపీడీఓ జయశ్రీ , తహశీల్దార్ వసంతరావు , స్థానిక వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి



**గోవిందరావుపేట. జులై.( జనం సాక్షి). 10.07.26.** అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రీ-ప్రైమరీ, పీఎం-శ్రీ కేంద్రాల విలీన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.18,000 వేతనం అమలు చేయాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా 24 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు, పెండింగ్ బకాయిలు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఇంక్రిమెంట్లు, టీఏ--డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించి ఉద్యోగ భద్రతను ప్రభుత్వం హామీ ఇవ్వాలని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ ఉద్యోగుల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ మురళికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కమిటీ సభ్యులు కే. పద్మారాణి, ఎస్. భాగ్యమ్మ, ధనలక్ష్మి, సీహెచ్. అరుంధతి, కే. పద్మావతి, పి. సరిత తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన సేవలు :డాక్టర్ స్వర్ణ రెడ్డి



ఖానాపూర్ జూలై 10 (జనం సాక్షి) ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వర్ణ రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా మాట్లాడారు. ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూసుకుంటున్నామని, అందుబాటులో ఉన్న వైద్య సేవలు అన్ని అందిస్తున్నామని అన్నారు. అలాగే క్షేత్రస్థాయిలో సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని విభాగాలలో సిబ్బంది ఉన్నారని వైద్యులు రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించి విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. రోగులు ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**తహసిల్దార్ సుజాత**



**ఖానాపూర్ జూలై 10 (జనం సాక్షి)** ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని తహసిల్దార్ సుజాత సిబ్బందికి సూచించారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని 10వ వార్డులో ఎస్ ఐఆర్ ప్రక్రియ తీరును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఓటర్లకు సరైన అవగాహన కల్పించాలని అవగాహన లేని వారికి సిబ్బంది ఎన్యుమరషన్ ఫారాలను పూరించాలని అన్నారు. తప్పులు దొర్లకుండ పర్యవేక్షణ చేయాలని సూపర్వైజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, స్థానిక కౌన్సిలర్ బండిపెల్లి సింధుజ ప్రకాష్ గౌడ్, కాలనీవాసులు మోరె సుభాష్, ఆంజనేయులు, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# సర్ సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**వాజేడు జూలై 10 ( జనం సాక్షి )** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా మొరుమూరు పంచాయతీలో గల కొప్పు సురు గ్రామంలో సర్ సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం పాల్గొన్నారు ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏ ఒక్క ఓటర్లు కూడా ఓటు హక్కు కోల్పోకుండా బూతు లెవెల్ ఏజెంట్లు దగ్గర ఉండి చూడాలని ఆయన అన్నారు సర్ సర్వేలో పాల్గొని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా అధికారులు సర్వే చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మరుమూరు సర్పంచ్ మడకం సుభద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే కాజావలి రోడ్డ దారేలు గారాపు వెంకటేశ్వర్లు లక్ష్మను చిచ్చడి వెంకటేశ్వర్లు సాధన పల్లి సుధీర్ తదితరులు పాల్గొన్నారు

# యాదవ కుల సంఘం అధ్యక్షునిగా తిరుపతి ఎన్నిక



**శాయంపేట, జూలై 10 ( జనం సాక్షి)** శాయంపేట మండలంలోని మైలారం గ్రామ మల్లికార్జున యాదవ సంఘం అధ్యక్షునిగా బత్తిని చిన్న తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. యాదవ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన తిరుపతి మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన కుల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, యాదవ సంఘ పెద్ద మనుషులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలి




**శాయంపేట ,జూలై 10 ( జనం సాక్షి)** శాయంపేట మండలంలోని గోవిందా పూర్ గ్రామంలో సర్పంచ్ దాసి స్వాతి శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ కాల్వల నరేందర్, గ్రామ పాలకవర్గం సభ్యుల సహకారంతో రూపాయలు 25 వేల విలువైన నాలుగు సోలార్ సిసి కెమెరాల కోసం సిఐ సుధాకర్ రెడ్డి ,ఎస్సై పరమేష్ సమక్షంలో సీసీ కెమెరాలు డెమోన్స్ట్రేషన్ నిర్వహించారు .ప్రతి గ్రామ పెద్దలు ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని సీఐ , ఎస్ఐ కోరారు .

## నైన్ పాక,నేరేడుపల్లి బిర్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**చిట్యాల,జూలై 10(జనం సాక్షి ):** మండలంలోని నైన్ పాక, నేరేడుపల్లి మధ్యలో బ్రిడ్జి నిర్మాణం లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే నిర్మాణం కొరకు రూ 4కోట్ల తో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ నిధులు సరిపోకపోతే అధికారులతో మాట్లాడి ఇంకా నిధులు వచ్చే విధంగా చేస్తామని తెలిపారు. శాశ్వతంగా ఉండే విధంగా పనులు చేసేవిధంగా చూస్తామన్నారు .నైన్పాక,నేరేడుపల్లి వజీనాపెల్లి, గొర్లవీడు,జంగేడు,కొంపెల్లి,కాసింపల్లి శాశ్వతంగా డబుల్ రోడ్డు అయ్యేవిధంగా గిద్ద ముత్తారం బోర్నపల్లి వెలిశాల ఆ గ్రామాల ప్రజలంతా జిల్లా కేంద్రానికి వెళ్లడానికి దగ్గరి దారి అవుతుంది కాబట్టి బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేంతవరకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి తిరుపతి రెడ్డి, గూట్ల తిరుపతి, ముకిరాల మధువంశికృష్ణ, కట్కూరి నరేందర్, అల్ల కొండ కుమార్,బుర్ర శ్రీనివాస్, నల్ల రాజిరెడ్డి, ఆకుల సుధాకర్, దూదిపాల బుచ్చిరెడ్డి, మేరుగు సంపత్ కుమార్, ఎంపీడీఓ, తహశీల్దార్, స్థానిక వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొయ్యూరు ఎస్ఐకి సన్మానం

### గ్రామీణ వైద్యుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమ్మయ్య



**మల్హర్,జూలై 10( జనం సాక్షి)** కొయ్యూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మహేందర్ కుమార్ను పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గ్రామీణ వైద్యుల మండల ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎడ్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ సమ్మయ్య, వార్డు మెంబర్ మెరుగు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చింతకింది సురేష్ ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సైని శాలువాతో ఘనంగా సన్మానించారు.మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ అందజేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుని సన్మానించిన పోగుల సారంగపాణి



**స్టేషన్ ఘన్పూర్, జూలై 10 ( జనం సాక్షి ) :** కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన పట్టణ కేంద్రానికి చెందిన అంబాటి కిషన్ రాజ్ ను శుక్రవారం జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్,మున్నూరు కాపుసంఘం జిల్లాఅధ్యక్షుడు, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన అంబటి కిషన్ రాజ్ను పోగుల సారంగపాణి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గట్టు కోటి తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

- విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలి
- విద్యాశాఖ మంత్రి సత్వరమే నియమించాలి



**మావల జూలై 11 (జనం సాక్షి):** విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బంధు శుక్రవారం జిల్లా లో విజయవంతం అయింది. విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, ఆదివాసీ గిరిజన సంఘం, పిడిఎస్ యు సంఘాలు బంధు ను చేపట్టాయి. ప్రభుత్వ పాఠశాలలను కూడా బందు చేయాలని నిరసన తెలుపడంతో విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే కుదించాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విద్యాశాఖ మంత్రిని నియమించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందించాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచలన్నారు. అక్షయపాత్ర, ఇస్కాన్, మన్నా వంటి సంస్థలకు కాకుండా మహిళా సంఘాల ద్వారానే అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి.పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, జి.ఓ. నెం. 7, 8, 9లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ బంధుకు జిల్లా ప్రజలు, ప్రైవేట్ యాజమాన్యాలకు, విద్యార్థులు,పోషకులు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిఏవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూసం సచిన్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు ఇషాంత్, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి మడావిగణేష్, సాయి, అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగిన విద్యార్థి సంఘ నాయకులు.

# ఎమ్మెల్యే మెప్పు కోసమే నగేష్ ఆరాటం

- పాయల్ శంకర్ది తప్పు లేదని నిరూపించుకోవాలి
- కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగేష్



మావల జూలై 11 ( జనం సాక్షి): ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్కు సంబంధించిన భూకబ్జా ఆరోపణలపై బీజేపీ నాయకుడు ఎన్రాల నగేష్ చేసిన వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగేష్ విమర్శించారు. శుక్రవారం కంది శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదిలాబాద్ పట్టణంలోని 72/3 సర్వే నంబర్కు చెందిన భూమి ప్రభుత్వ భూమిగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే తన భార్య పేరుతో 11 ప్లాట్లు, అల్లుడు సిద్ధార్థ పేరుతో నాలుగు ప్లాట్లు, మరికొన్ని ప్లాట్లను తన సిబ్బంది పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకుకొని సంబంధిత పత్రాలను మీడియాకు చూపించారని, ఈ అంశంపై త్వరలోనే జిల్లా కలెక్టర్, ఎస్పీలకు మరోసారి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యేపై ఎలాంటి ఆరోపణలు వచ్చినా వెంటనే మీడియా సమావేశం నిర్వహించి సమర్థించే ఎన్రాల నగేష్కు ఈ విషయాలు తెలియవా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మెప్పు పొందేందుకే ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. చట్టబద్ధంగా సంపాదించిన ఆస్తిపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ప్రభుత్వ భూములను ఆక్రమించే ప్రయత్నాలను మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి నిర్మించిన ప్రజా భవన్ ను కూల్చివేస్తామని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజా భవన్ ను తన సొంత ఖర్చులతో ప్రజాసేవ కోసం నిర్మించారని తెలుసుకోవాలని సూచించారు. అన్ని పత్రాలు అనుమతులు ఉన్న తర్వాతే నిర్మాణం జరిగిందని తెలిపారు.కంది శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో ప్రజాసేవ కోసం నిర్మించారని, అందుకు సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. అలాంటి వ్యక్తిపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నిజాలు తెలుసుకుని మాట్లాడాలని ఎన్రాల నగేష్కు హితవు పలికారు. బీజేపీ పార్టీ కార్యాలయ స్థలంపైనే అనుమానాలు ఉన్నాయని, అది పూర్తిగా చట్టబద్ధమైతే ప్రారంభోత్సవానికి రాష్ట్ర నాయకులు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. న్యాయవాదిగా ఉన్నప్పటికీ వాస్తవాలను పక్కనబెట్టి ఎమ్మెల్యేకు అనుకూలంగా మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖీజర్ పాషా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, మాజీ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్ మహబూబ్, నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, శాంతన్ రావు, ఎంఏ షకీల్, నిమ్మల గౌతమ్ రెడ్డి, పోతారెడ్డి, మంచాల మల్లయ్య, ప్రభాకర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**స్టేషన్ ఘన్పూర్, జూలై 10 ( జనం సాక్షి ) :** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ స్టేషన్ ఘనపూర్లో విజయవంతం అయ్యింది. ఏఐఎస్ఎఫ్ జనగాం జిల్లా నాయకుడు పస్తం పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలు కళాశాలలు బంద్ చేపించారు. ఈ సందర్బంగా పస్తం పృథ్వీరాజ్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేయాలనీ, గురుకులా లకు సొంత భవనాలు నిర్మించాలని, ఎంఈఓ, డిఈఓ, రెగ్యులర్ పోస్ట్లను భర్తీ చేయాలనీ, ప్రభుత్వ మరియు సాంఘీక సంక్షేమ హాస్టల్లలో దుస్తులు మరియు కాస్మోటిక్స్ అందించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని నియంత్రించాలని తదితర డిమాండ్లతో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ పిలుపునివ్వడం జరిగింది అని ఆ పిలుపులో భాగంగా స్టేషన్ ఘనపూర్లో విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యిందని తెలిపారు. బంద్కు సహకరించిన ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బానోతు తిరుపతి, బుస్సా రోహి త్, నీరటి సంతోష్, అఖిల్, నిఖిల్, పాల్గొన్నారు. బంద్కు సిపిఐ నాయకులు తోట రమేష్, ఎండి రహ్మతుల్లా, సంఘీభావం తెలిపారు.

# పేదలు ఆత్మ గౌరవంగా బ్రతకాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

- బోడ మాణిక్యం తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభం.
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్.



**చెన్నారావుపేట, జులై 10 ( జనం సాక్షి ):** పేద ప్రజలు ఆత్మగౌరవంగా బ్రతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి, బోడ మాణిక్యం తండా గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ లు అన్నారు. శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు బోడ మాణిక్యం తండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు కన్నం సంజీవ, కన్నం సౌజన్య, బోడ శివారాణిల ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియచేసి త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.5 లక్షలను విడతల వారిగా అందుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలోచెరువు కొమ్ము తండా సర్పంచ్ భూక్య మైబు సింగ్ రాథోడ్, ఉప సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ భూక్య నర్సు నాయక్, 16 చింతల తండా సర్పంచ్ బానోతు విక్రమ్, మాజీ సర్పంచ్ భాస్కర్, ఉప సర్పంచ్ సునీత వీరన్న, వార్డ్ మెంబర్లు బోడ మంగ సుమన్, అమ్మి, బొజ్జ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కందికట్ల అనిల్, భూక్య సుమన్ నాయక్, మాతంగి కొమురయ్య, గిరిబాబు, నరసింహా, నర్సింగ్, విజయ్, వెంకట్, భూక్య శీను, అయ్యగారు శ్రీనివాస్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి , జూలై 10, జనం సాక్షి** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి జిల్లా విద్యాశాఖ, మహిళ-శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. అంగన్వాడిలోని పిల్లలు ప్రభుత్వ పాఠశాలలలో చేరేలా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో ఆహారం రుచిని ఉపాధ్యాయులు ముందుగా పరీక్షించాలని, వంట మనుషులకు, సహాయకులకు అవసరమైన శిక్షణ అందించాలని తెలిపారు. ఈసారి పిల్లలకు అందించే ప్రోగ్రెస్ కార్డులను హోలీస్టిక్ కార్డులుగా అందించడం జరుగుతుందని, నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లగరిగలో రూ.10 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తాం

- రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తాం..
- విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు సీఎం కృషి..
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ చిట్యాల, (జనంసాక్షి):** చల్లగరిగలో రూ.10కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తామని, ఈ ప్రాంత రోడ్లను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండలంలోని చల్లగరిగలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగంగా అమలవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి ఒకటి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో చల్లగరిగ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్ లో రూ.10కోట్లతో ముందుగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి తరువాత మరిన్ని నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. సుమారు 15వందల మంది స్టూడెంట్స్ ఈ స్కూల్ లో విద్యనభ్యసించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, స్కూల్ లో ప్రైమరీ విద్య నుండి 12వ తరగతి వరకు విద్యాభ్యాసం ఉంటుందని, సర్కారు బడిలో చదివే స్టూడెంట్స్ కు మాత్రమే ఈ స్కూల్ లో చదివే అవకాశం ఉంటుంది కాబట్టి, అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని విజ్ఞప్తి చేశారు. చల్లగరిగలో ఏర్పాటు కానున్న పబ్లిక్ స్కూల్ కు అనుకూలంగా ఈ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ గ్రామాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామని, ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిద్దుతామని తెలిపారు. చల్లగరిగలో సీసీ రోడ్లు నిర్మించి, బస్టాండ్ ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. చల్లగరిగ నుండి కొత్తపేట వరకు డబుల్ రోడ్డు మంజూరైందని, స్థానికంగా ప్రస్తుతం రూ.56 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామని చెప్పారు. దీంతో పాటు మిగతా నాలుగు రోడ్లకు కూడా సీసీ రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామంలోని రామాలయంకు ఇటీవలె దేవాదాయ శాఖ నుండి రూ.10లక్షలు మంజూరు చేయడం జరిగిందని, టూరిజం శాఖ నుండి మరో కూడా రూ.1 కోటి రూపాయలు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరిపెల్లి జంపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి తిరుపతి రెడ్డి, గూట్ల తిరుపతి, ముకిరాల మధువంశీకృష్ణ, కట్కూరి నరేందర్, అల్లకొండ కుమార్, బుర్ర శ్రీనివాస్, నల్ల రాజిరెడ్డి, ఆకుల సుధాకర్, దూదిపాల బుచ్చిరెడ్డి, మేరుగు సంపత్ కుమార్, బండి రాజు, ఎంపీడీఓ, తహశీల్దార్, స్థానిక వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**రామకృష్ణాపూర్, జూలై 10(జనంసాక్షి):** తాడిచెర్ల బ్లాక్-2 బొగ్గు గనిని సింగరేణికి కేటాయించడానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గనుల శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సిహెచ్పిలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. తాడిచర్ల బ్లాక్-2 గనిని సింగరేణికి కేటాయించడానికి నిర్విరామంగా కృషిచేసిన గడ్డం వంశీకృష్ణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గని ఏర్పాటుతో పరోక్షంగా వందలాదిమందికి ఉపాధి అవకాశం కలుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి ఎం.డి అజిత్, గాండ్ల సమ్మయ్య, మహంకాళి శ్రీనివాస్, గోపతి బానేష్, బత్తుల వేణు, చిలుకల మధు, నరసయ్య, రాజేష్, నర్సింగం, రాజిరెడ్డి, శ్రీనివాస్, మనోహర్, మహిళా నాయకురాలు అనిత, లావణ్య పాల్గొన్నారు.

# కింద పడిన వృద్ధుడికి అండగా నిలిచిన 108 అత్యవసర సేవలు

### స్కూప్ స్ట్రక్చర్‌తో సురక్షితంగా అంబులెన్స్‌లోకి తరలించిన అంబులెన్స్ సిబ్బంది



**చెన్నారావుపేట, జూలై 10 ( జనం సాక్షి):** మండలంలోని వాల్య తండాకు చెందిన బానోత్ రాములు ప్రమాదవశాత్తు అదుపుతప్పి శుక్రవారం కిందపడటంతో ఎడమ తొంటి (హిప్) భాగంలో తీవ్ర గాయమైంది. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని అత్యవసర సేవలు అందించారు. పైలట్ వైనాల నాగరాజు స్కూప్ స్ట్రెచర్ సహాయంతో బాధితుడిని అత్యంత జాగ్రత్తగా అంబులెన్స్‌లోకి తరలించారు. అనంతరం ఈఎంటీ పాలడుగుల రవి గాయాన్ని పరిశీలించి ఎడమ తొంటి భాగానికి స్ప్లింట్ అమర్చి అవసరమైన ప్రథమ చికిత్స అందించారు. అనంతరం బాధితుడిని మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి సురక్షితంగా తరలించి వైద్యులకు అప్పగించారు. అత్యవసర పరిస్థితిలో 108 సిబ్బంది చూపిన వేగవంతమైన స్పందన, సమయోచిత వైద్య సేవలను ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అభినందిస్తూ పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటీ పాలడుగుల రవిని ప్రశంసించారు. ప్రజలు ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఆలస్యం చేయకుండా 108 ఉచిత అత్యవసర సేవలను వినియోగించుకోవాలని 108 సిబ్బంది సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల పని చేయాలి



**శాయంపేట, జూలై 10 (జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల ఎస్సీ సెల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అర్హులైన నిరుపేదలకు అందించడంలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు .అనంతరం ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా మారేపల్లి కట్టయ్య, ఉపాధ్యక్షుడిగా కోకిల జగన్ ,ప్రధాన కార్యదర్శిగా ఆరె కమలాకర్ , కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, శానం కుమారస్వామి, మామిడిపల్లి సాంబయ్య, ప్రేమ్ సాగర్, సుకుమార్, శ్రీనివాస్, సాదయ్య, బానోతు, సుమన్ ,మారపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు

## నంబర్ వన్ కాలనీలో మృతుడి కుటుంబానికి పరామర్శ

### నివాళులర్పించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నారావుపేట జూలై 10( జనం సాక్షి):** చెన్నారావుపేట నెంబర్ వన్ కాలనీకి చెందిన కంజర్ల రాములు యాకమ్మ దంపతుల పెద్ద కుమారుడు కంజర్ల సాయిబాబు( 48) అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం అతని మృతదేహంపై కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్ లు వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ కందిక విజయ విక్టర్, వార్డు సభ్యులు ఈసంపల్లి ఐలయ్య, కొమ్ముల పూల బాబు, గ్రామ ఇందిరమ్మ కమిటీ మెంబర్ కందిక సునీల్ కుమార్, మాజీ డైరెక్టర్ జంగిలి సమ్మయ్య, బొమ్మ కంటి రాజు, కేశపాక యాకయ్య, కేశపాక విజేందర్, ఆరూరి యాదగిరి, ఏలియా, నర్మెట నర్సయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నారావుపేట, జూలై 10 ( జనం సాక్షి )** బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి రమేష్‌కు రూ. 19 వేల 500, టేకుల పవన్‌కు రూ. 28 వేల 600, చాపర్తి యాకమ్మకు రూ. 20 వేల 500 నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. ఆ చెక్కులను బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమారస్వామి, సొసైటీ డైరెక్టర్‌లు జున్నుతుల మహేందర్ రెడ్డి, జోరు వీరయ్య, బొంత శ్రీనివాస్, మెంతుల రమేష్, నరసింహా రెడ్డి, తోట రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో టీవీ ప్రారంభించిన సర్పంచ్ పారిజాతం సురేష్



**పెద్దవంగర జూలై 10(జనం సాక్షి )** విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎక్స్ రోడ్డు వద్ద ప్రభుత్వ పాఠశాలకు సర్పంచ్ రెండు నెలల జీతంతో టీవీ పాఠశాలకు ఇప్పించారు. ఎంఈఓ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీటి సాయంతో పిల్లలకు ఆడియో విజువల్ ఆటలు పాటలు ప్రాజెక్టులకు రూపంలో బోధన సులభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనపురం వినోద్,మోహన్ రావు, గద్దల ఉప్పలయ్య, ముద్దసాని రవి, ధనంజయ్, రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే మన లక్ష్యం

### డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి జులై 10 (జనం సాక్షి) :** టీపీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, క్షేత్రస్థాయి కార్యాచరణ మరియు ఏఐసిసి, టీపీసీసీ నివేదికల సమర్పణపై చర్చించేందుకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. హనుమకొండలోని డీసీసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా పరిధిలోని మండల అధ్యక్షులు, మరియు వర్ధన్నపేట నియోజకవర్గ జిడబ్ల్యూఎంసి పరిధిలోని డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి, టీపీసీసీ ట్రైనర్ పులి అనిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల ప్రకారం జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయి నుండి పటిష్టం చేయడమే మన మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ప్రతి మండలం, ప్రతి డివిజన్ పరిధిలో పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజలతో మమేకమవుతూ, సమన్వయంతో క్షేత్రస్థాయి కార్యాచరణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐసిసి, టీపీసీసీలకు సమర్పించాల్సిన నివేదికల విషయంలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసి, నివేదికలను సకాలంలో అందించాలని నాయకులకు సూచించారు. నాయకులు, కార్యకర్తలు అందరూ ఒకే తాటిపైకి వచ్చి ముందుకు సాగాలని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీని మరింత ప్రజాదరణ పొందేలా ముందుకు తీసుకెళ్తామని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. పార్టీ క్రమశిక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని, ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తే నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన సున్నితంగా హెచ్చరించారు. అనంతరం 'చరక' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ సంస్థాగత ముఖ్య సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పెండింగ్ డీఏలు, పిఆర్సి వెంటనే ప్రకటించాలి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్



**నడి కూడ జులై 10 (జనం సాక్షి) :**రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డిఏలుపిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు .శుక్రవారం నడి కూడ మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా వరికోలు ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 జూలై 1 నుంచి అమలు కావాల్సిన పిఆర్సి 36 నెలలు గడిచినప్పటికీ నేటికీ కూడా కనీసం నివేదికను కూడా బహిర్గతం చేయలేదని వెంటనే పిఆర్సి నివేదికను బహిర్గతపరిచి వెంటనే అమలు చేయాలని అన్నారు.. పిఆర్సి ఆలస్యం వల్ల ఇప్పటికే ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఒక పిఆర్సిని నష్టపోయారని అన్నారు. ఆరు నెలలకు ఒకసారి చెల్లించాల్సిన కరువుభత్యాన్ని ఆరు విడతలు పెండింగ్లో ఉన్నప్పటికీ. నేటి వరకు ప్రకటించలేదని వెంటనే డిఏలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారం చేసి డైట్ లెక్చరర్ ,డిప్యూటీ డీఈఓ , డీఈఓ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అన్నారు. కేజీబీవీలలో పనిచేసే సిబ్బందికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని అన్నారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మెరుగు ప్రసన్న ఆనంద్, టీఎస్ యుటిఎఫ్ నడికుడ మండల శాఖ అధ్యక్షులు రవీందర్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు పల్లె శ్రీనివాస్, మండల బాధ్యులు దేవా ,రవికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## హన్మకొండ జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

- విద్యారంగాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదు
- హన్మకొండలో వామపక్ష విద్యార్థి సంఘాల ర్యాలీ, రాస్తారోకో




**హనుమకొండ ప్రతినిధి జులై 10 (జనం సాక్షి ):** తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ, విద్య రంగాభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదని వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు. విద్యా రంగ సమస్యలు పరిష్కరించడం చేతగాక పోతే తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పూర్తిగా విజయవంతం అయింది. జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించగా,ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించాయి. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కాకతీయ యూనివర్సిటీ ఎస్.డి.ఎల్.సి.ఇ. జంక్షన్ నుండి వందలాది మంది విద్యార్థులతో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం విద్యార్థులతో భారీ ర్యాలీ తీసి,మర్కాజి స్కూల్ సెంటర్ లోని మెయిన్ రోడ్డు పై గంట సేపు రాస్తారోకో నిర్వహించగా పోలీసులు విద్యార్థి సంఘల నాయకులను అరెస్టు చేసి బలవంతంగా హనుమకొండ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల జిల్లా బాధ్యులు భాష బోయిన సంతోష్ ఏఐఎస్ఎఫ్, మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ,బి.నరసింహారావు పి.డి.ఎస్.యు, మాస్ సావిత్రి ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్, మద్రి మహేష్ పి.డి.ఎస్.యు, రోహిత్ ఏ.ఐ.ఎస్.బి, వెంకటేష్ ఎ.ఐ.డి.ఎస్.ఓలు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో విద్యారంగం పూర్తిగా భ్రష్టు పట్టిపోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరచుకోని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టాన్ని రూపొందించాలని, తక్షణమే పెండింగ్‌లో ఉన్న 9వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలని, డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరీ ప్రణీత్,పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు వంగేటీ మోహన్ ,ఎ.ఐ.ఎస్.బి జిల్లా నాయకులు మిస్బా, తాజుద్దీన్, సమీర్,పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వంశీ, కార్తీక్, ఏ.ఐ.డి.ఎస్.ఓ. జిల్లా నాయకులు మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్
- రూ.21 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**సిరికొండ జనం సాక్షి జులై 10 :** మారుమూల గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. శుక్రవారం సిరికొండ మండల కేంద్రంలో రూ.21 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, భూమిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తూ రూ.10 లక్షలతో వీఓ భవనం, ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించేందుకు రూ.5 లక్షలతో కల్వర్టు, గ్రామ అంతర్గత రవాణా మెరుగుదలకు రూ.6 లక్షలతో రెండు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొడ్డు దత్తాత్రి, ఉప సర్పంచ్ తోకల రాజు, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేశ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంచం లక్ష్మన్, ఇచ్చోడ మండల కన్వీనర్ కల్లెం నారాయణరెడ్డి, మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, జిల్లా కార్యదర్శి షేక్ ఇమామ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, మాజీ జడ్పీటీసీ కుంరం చంద్రకళ రఘురాం, మాజీ సర్పంచ్ పెందూర్ అనిల్, పలువురు సర్పంచులు, నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలిస్తే కేసులే

- నంబర్ ప్లేట్లు లేని వాహనాలు
- సీజ్ ఏఎస్సై బలిరాం



**సిరికొండ (జనం సాక్షి) జులై 10:** మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిరికొండ ఏఎస్సై బలిరాం అన్నారు. శుక్రవారం సిరికొండ మండల కేంద్రంలోని వాయిపేట్ రహదారిపై వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, బీమా తదితర పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా ప్రయాణించవద్దని, పెండింగ్ ఈ-చలాన్లను వెంటనే చెల్లించాలని, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో పోలీసులు భరత్, రవీందర్ పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లలు వద్దు సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలి

### మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్




**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 10 ( జనం సాక్షి ) :** మత్స్యకారుల సమస్యల కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం అమానుషం వెంటనే విడుదల చేయాలని, ఉచిత చేప పిల్లలు వద్దు సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కోహెడలో మత్స్య శాఖ మంత్రి వాకటి శ్రీహరి పాల్గొన్న కార్యక్రమంలో తెలంగాణ మత్స్యకారులు తమ న్యాయమైన సమస్యలను ప్రస్తావిస్తూ చేపట్టిన నిరసనను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టిఎంకెఎంకెఎస్) జనగామ జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. తెలంగాణ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంక ల నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లల బాలకృష్ణతో పాటు నిరసన తెలిపిన నాయకుల ను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిం చారు.రాష్ట్రంలో వేలాది మంది మత్స్యకారులు చెరువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నప్పటికీ, ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పేరుతో అవినీతి, జాప్యం, నాణ్యత సమస్యలు తలెత్తు తున్నాయని,దీనివల్ల మత్స్య సహకార సంఘాల కు ఆశించిన ప్రయోజనం కలగడం లేదని పేర్కొ న్నారు. అందువల్ల చేప పిల్లలు సరఫరా చేసే విధానాన్ని రద్దు చేసి, వాటి విలువకు సమానమై న మొత్తాన్ని నేరుగా మత్స్య సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో సంఘాలే స్థానిక అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన చేప పిల్లలను కొను గోలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.విధి నిర్వహణలో లేదా ప్రమాదాలకారణంగా మరణిం చిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా, బీమా సాయం ఇప్పటికీ అందని అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని చెల్లింపులను వెంటనే విడుదల చేయాలని కోరారు. మత్స్యకారులు పట్టిన చేప లను అమ్ముకునేందుకు సరైన మార్కెట్ సౌకర్యా లు లేక మధ్యవర్తుల దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం మత్స్యకారుల సమస్యలను పరిష్క రించకుండా ఈ అణచివేత ధోరణి ఇలాగే అవలంబిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడ తామని హెచ్చరించారు.

# ఆపదలో అండగా మిత్రులు

### రూ. 10,101 ఆర్థిక సాయం



**సిరికొండ (జనం సాక్షి) జులై 10 :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిత్రుడికి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూత అందించారు. సిరికొండ గ్రామానికి చెందిన ఉయిక విశ్వనాథ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, వారం రోజులుగా నిజామాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం సుమారు రూ.4 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న 2010 పదో తరగతి పూర్వ విద్యార్థులు స్పందించి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.10 వేల నగదును విశ్వనాథ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. విశ్వనాథ్ త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం




**తొర్రూరు, జూలై 10 (జనం సాక్షి):** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ తొర్రూర్ లో విజయవంతం అయ్యింది. లిఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎండి అమీర్, పీడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, పిడిఎస్యు మండల నాయకులు భానోత్ అంజన్ కుమార్ సంయుక్తంగా మాట్లాడుతూలి ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు తొర్రూర్ మండల కేంద్రం లోని అన్ని ప్రవేట్ పాఠశాలలు మరియు ప్రభుత్వం పాఠశాలలు,కళాశాలలు బంద్ చేపించారు. ఈ సందర్భంగా బందు మహేందర్, అమీర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేయాలనీ, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఎంఈఓ, డిఈఓ, రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలనీ, ప్రభుత్వ మరియు సాంఘీక సంక్షేమ హాస్టల్ లలో దుస్తులు మరియు కాస్మోటిక్స్ అందించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని నియాంత్రించాలని తదితర డిమాండ్‌లతో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పిలుపునివ్వడం జరిగింది అని ఆ పిలుపు లో భాగంగా తొర్రూర్ లో విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యిందని తెలిపారు. బంద్ కు సహకరించిన ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేనిపక్షం లో రాబోయే రోజుల్లో ఆందోళన లు తీవ్రతరం చేస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల కార్యదర్శి మహేష్,ఆకాష్, పిడిఎస్యు నాయకులు రాజేష్, ఏఐవైఎఫ్ నాయకులు అజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

### నివాళులర్పించిన సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్



**చెన్నారాపేట, జూలై 10 ( జనం సాక్షి):** మృతుడి కుటుంబాన్ని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు. మండల కేంద్రంలోని నెంబర్ వన్ కాలనీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కంజర్ల సాయి బాబు అనారోగ్యంతో బాధ పడుతూ మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న ఆయన శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కంజర్ల సాయి బాబు మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులు యాకమ్మ, రంజాన్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సొసైటీ డైరెక్టర్ కందిక విజయవిక్టర్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, కందిక సునీల్ కుమార్, వార్డు సభ్యులు కొమ్ముల పూల బాబు, కోల విజయ్, కందిక పృద్వీరాజ్, జంగిలి సంపత్, బొక్కల రాజు, గజ్జి రాజు, జిల్లా రాజు, జంగిలి రాజేష్, చిలుక నర్సయ్య, కనకయ్య, టేకుల చిన్ని, మహేష్, కుమారస్వామి, శ్రీను, భాస్కర్, భిక్షపతి, శ్రీను, ఏలీయా, సుదర్శన్, మైసయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓను కలిసిన ప్రజా ప్రెస్ క్లబ్ పాత్రికేయులు



**లక్ష్మణ చందా, జూలై 10 (జనం సాక్షి)** మండలంలోని నూతన ఎంఈఓ రాజు నాయక్‌నీ ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. విద్యార్థులకు అన్ని విషయాలలో అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఇక్కడ ఎంఈఓగా పనిచేసిన అశోక్ వర్మ పదవి విరమణ కాగా ఆయన స్థానంలో స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ ప్రస్తుత ఏంఈవోగా వచ్చారు.

## చామనపల్లి పాఠశాలలో మొక్క నాటి నీరు పోసిన ఎస్సై శ్రావణి



**లక్ష్మణ చందా, జూలై 10 (జనం సాక్షి)** మండలంలోని చామనపల్లి గ్రామంలోనీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున ఎస్సై శ్రావణి మరియు సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డి మరియు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎస్ఎస్ శ్రావణి మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాలు మరియు గంజాయి గస్తీపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయులు, ఉప సర్పంచ్ గంగారెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వే బ్రిడ్జి వద్ద మాత్రమే సీసీ కెమెరాలు : పిఓ వివరణ



**కాళేశ్వరం , జూలై 10 , ( జనం సాక్షి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి ఇసుక క్వారీలో ఎటువంటి అక్రమ వసూలు జరగట్లేదని టీజీఎండిసి పిఓ కలెక్టర్ కు నివేదిక ఇచ్చిన నేపథ్యంలో జనం సాక్షి ప్రతినిధి కన్నెపల్లి ఇసుక క్వారీ క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లగా లోడింగ్ వద్ద ఎటువంటి నిఘా నేత్రాలు లేకపోవడం గమనార్హం . అలాగే సెక్యూరిటీ వ్యవస్థ కూడా శూన్యం. ఈ విషయంపై పిఓను ఫోన్ లో వివరణ కోరగా ఇసుక క్వారీ లోని వేబ్రిడ్జి వద్ద మాత్రమే సిసి కెమెరాలు ఉంటాయని వర్షానికి లారీలు దిగబడినప్పుడు వేరే చోట లోడింగ్ జరుగుతుందని తెలిపారు. వాహనాలు వే బ్రిడ్జి మీదుగా బయటికి వస్తాయని అందుకే అక్కడే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే లారీల కు పార్కింగ్ గా అంతరాష్ట్ర వంతెన అనే శీర్షికన జనం సాక్షి లో వార్త రాగా దానికి వివరణగా ఒకటి రెండు రోజుల్లో లారీలకు పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేస్తామని వివరణ ఇచ్చారు.

## గూడూరు సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక..

### అద్యక్షుడుగా శ్రావన్, కార్యదర్శిగా రాములు



**పాలకుర్తి, జూలై 10(జనంసాక్షి)** గూడూరు చేనేత సహకార సంఘం పాలక వర్గం ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని గూడూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరనలో ఉదయం 7 గంటల నుంచి మద్యాహ్నాం 1 గంటల వరకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 74 మంది సభ్యులుండగా, 69 మంది తమ ఓటు హక్కును వినియోగించారు. మొత్తం 9 మంది డైరెక్టర్లుగా విజయం సాధించారు. అనంతరం గూడూరు చేనేత సహకార సంఘం అధ్యక్షుడుగా రచ్చ శ్రావన్, ఉపాధ్యక్షుడుగా సామల సదానందం, కార్యదర్శిగా గర్దాసు రాములు. కోశాధికారిగా చిదురాల రాములు ఎన్నిక కాగా, దీనికి సంబధించిన దృవ ప్రతాలను ఎన్నికల అధికారి జే. సోమశేఖర్ అందచేశారు. డైరెక్టర్లుగా రచ్చ లక్ష్మీ, సామల కమలమ్మ, ఐరేండ్ల మార్కెండయ్య, గరాందసు రాములు, చిదురాల రాములు, చిలుకమారి ఉప్పలయ్య, రచ్చ శ్రావన్, శ్రీపతి నవీన్, సామల సదానందం ఎన్నికయ్యారు.

## ఆపరేషన్ ముస్కాన్-12లో భాగంగా ప్రత్యేక తనిఖీలు



**కాళేశ్వరం , జూలై 10 , ( జనం సాక్షి).** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమంలో భాగంగా నిర్మాణ ప్రదేశాలు, ఇసుక స్టాక్ యార్డులు, పరిశ్రమలు మరియు ఇతర కార్మిక ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం, బాలల అక్రమ రవాణాను అరికట్టడం మరియు ఆపదలో ఉన్న చిన్నారులను రక్షించడం ప్రధాన లక్ష్యంగా ప్రతి సంవత్సరం జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ , జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనిఖీల సందర్భంగా కార్మికులు, యజమానులు మరియు ప్రజలకు బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిషేధం, చైల్డ్ హెల్ప్ లైన్ సేవలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టవిరుద్ధమని, అలాంటి సంఘటనలు గమనించిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 కు సమాచారం అందించాలని కోరారు. ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమాన్ని పోలీస్ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ , కార్మిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మరియు ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ల సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో కాటారం ఆపరేషన్ ముస్కాన్ సబ్-డివిజన్ ఎస్ఐ ఎ. కళ్యాణ్, హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ చంద్, చంద్రశేఖర్, రజిని, చైల్డ్ వెల్ఫేర్ విభాగం లింగారావు, సాయిరాం, ప్రవీణ్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలి

- సిఎంఆర్ సరఫరాలో జాప్యానికి తావులేకుండా చర్యలు చేపట్టాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 10, జనం సాక్షి** జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. సంబంధిత జి.పి.ఓ.లు , బి.ఎల్.ఓ.లు, బి.ఎల్.ఓ. సూపర్‌వైజర్లు, అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేయడంతో పాటు, సమాచార నమోదు, సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత ఖచ్చితత్వంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి దశలో నాణ్యతను పాటిస్తూ నిర్ణీత కాలపరిమితిలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలోని వాసవి రైస్ మిల్లు, లక్ష్మీ గణపతి రైస్ మిల్, అంబికా సాయి రైస్ మిల్లులను తనిఖీ చేశారు. మిల్లింగ్ కార్యకలాపాలను తక్షణమే ప్రారంభించి, కస్టమ్ మిల్డ్ రైస్‌ను ప్రభుత్వానికి సకాలంలో అందజేయాలని రైస్ మిల్లుల నిర్వాహకులను ఆదేశించారు. సిఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం సరఫరా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని, ఇకపై ఎలాంటి జాప్యానికి తావు లేకుండా మిల్లింగ్ ప్రక్రియను పూర్తి చేసి సిఎంఆర్‌ను సకాలంలో అందజేయాలని సూచించారు. అనంతరం మంచిర్యాల మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, జి.పి.ఓ.లు, బి.ఎల్.ఓ.లు, ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్న ఇతర అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న కార్యకలాపాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సేకరిస్తున్న సమాచారాన్ని స్పష్టంగా నమోదు చేయడంతో పాటు ఎన్యూమరేషన్ ప్రక్రియను డిజిటలైజ్ చేయాలని సూచించారు. డేటా సేకరణలో పారదర్శకత, నాణ్యతను పాటించాలని, ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఎలాంటి జాప్యం లేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ముందస్తు సమాచారం
- తాండూర్ ఎస్ఐ ప్రసాద్ రావ్




**తాండూర్, జులై 10(జనం సాక్షి)** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల డీసీపీ భాస్కర్ ,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య పర్యవేక్షణలో ఉర్స్ ఉత్సవాల సందర్భంగా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ముందస్తు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రసాద్ రావు సూచించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ శుక్ర శని ఈ రెండు రోజుల్లో మేజర్ తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దర్గా వద్ద నిర్వహిస్తున్న ఉర్స్ ఉత్సవాలను పురస్కరించుకొని జాతరకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లించి సూచనలు ఇవ్వడం జరుగుతుంది .శనివారపు అంగడి బజారు నుండి రేచిని అచలాపూర్ వెళ్లే ప్రయాణికులు అశోక్ నగర్- రచ్చబండ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది .అదేవిధంగా తాండూర్ ,రేచిని, అచలాపూర్ నుండి ఐ.బి వైపుకు వెళ్లే ప్రయాణికులు గ్రంథాలయం -రచ్చబండ మీదుగా రేచిని రైల్వే అండర్ బ్రిడ్జి వైపు నుండి వెళ్లాలని తెలియజేస్తున్నాము. జాతరకు వచ్చే వాహనాలకు తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రదేశం నందు పార్కింగ్ స్థలాన్ని అదేవిధంగా పాత సరస్వతి శిశు మందిర్ ప్రాంగణం ఆవరణలో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది .ఈ రెండు రోజులపాటు అత్యవసర వాహనాలను మినహాయించి ఇతర వాహనాలను లోనికి అనుమతించ బడవని తెలియజేస్తున్నాము .కావున ప్రతి ఒక్కరూ ఈ రెండు రోజులపాటు పోలీసు శాఖ వారి నియమ నిబంధనలు పాటించాలని కోరుకుంటున్నాము. అదేవిధంగా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తమ సిబ్బంది అక్కడే అందుబాటులో ఉండడం జరుగుతుంది .సీసీ కెమెరాల పర్యవేక్షణ తో పాటు డ్రోన్ కెమెరాలో ఈ ప్రాంతమంతా వీక్షించడం జరుగుతుంది .జాతరకు వచ్చే భక్తులు విలువైన ఆభరణాలతోపాటు నగదుపట్ల జాగ్రత్త గా వ్యవహరించాలి. ప్రతి ఒక్కరు పోలీసు శాఖ వారి సూచనలు పాటించి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు శాఖ వారికి సహకరించాలని ఆయన స్పష్టం చేశారు.

# చింతూరు గ్రామంలో పెసా గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం

- అంగన్వాడీ ఆయా టీచర్ పోస్టు లు ఆదివాసీలకే కేటాయించాలని ఏకగ్రీవంగా తీర్మానం
- న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్న ఆదివాసీలు
- ఆదివాసీ నవనిర్మాణ సెన నాయకులకు ధన్యవాదములు తెలిపిన ఆదివాసీలు



**వాజేడు, జులై10(జనం సాక్షి) :** ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన అంగన్వాడీ ఆయా టీచర్ పోస్టుల నోటిఫికేషన్ రాజ్యాంగం లోని ఐదో షెడ్యూల్ స్ఫూర్తిని దెబ్బతిసేలా ఉన్నాయని వాజేడు మండలం చింతూరు గ్రామపంచాయతీ ఆదివాసీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. చింతూరు గ్రామం లో అంగన్వాడీ ఆయా టీచర్ పోస్టులు రెండు ఎస్సి కి కేటాయించడం తో ఆదివాసీలకు అన్యాయం తీరని అన్యాయం జరిగిందని అన్నారు. అందుకే పెసా చట్టం ప్రకారం మాకు స్వయం నిర్ణయాధికారం, స్వయం పాలనా అధికారం రాజ్యాంగ బద్దంగా లభించిందన్నారు. మా హక్కులను చట్టాలను పాలకులు లెక్కచేయనప్పుడు మా ఐదో షెడ్యూల్ పరిపాలన మేము కోన సాగిస్తామని ఆదివాసీలు పేర్కొన్నారు. ఐదో షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీ ఏతరులకు భూమి హక్కులు, స్థిర చరాస్తులు పొగసుకునే హక్కు, రాజకీయపరమైన హక్కులు లేనప్పుడు ఉద్యోగం పొందే హక్కు ఎక్కడిది అని ఆదివాసీలు ప్రశ్నించారు. మావానాటే మావ రాజ్యం అంటూ నినదించారు. షెడ్యూల్ చట్టాలను ఉల్లంఘించి ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన ఆదివాసీ ఏతరులు మా నీళ్లు నిధులు, నియామకాలను కాజేస్తూ ఉన్నారని చివరికి మా బ్రతుకులను హరిస్తున్నట్టు ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన అంగన్వాడీ నోటిఫికేషన్ మరియు రిజర్వేషన్ విధానాన్ని వ్యతిరేఖిస్తూ ఉన్నామని అన్నారు. శుక్రవారం న చింతూరు గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం సుమాంజలి అధ్యక్షతన గ్రామం లో పెసా గ్రామసభ నిర్వహించుకున్నట్టు తెలిపారు. ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి సహాయం తో ఆయన పెసా చట్టం పై తమకు కల్పించిన అవగాహన తో పెసా గ్రామసభ నిర్వహించుకొని ఆదివాసీల స్వయం నిర్ణయాధికారాన్ని ప్రకటించుకున్నామని ఆదివాసీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి గొడవలకు తావు ఇవ్వకుండా భద్రతా బాధ్యలు వాజేడు ఎస్సై జక్కుల సతీష్ హాజరు అయ్యారు. పెసా ఉపాధ్యక్షులు పెద్ది జగపతి బాబు,పంచాయతీ సెక్రటరీ అశోక్, పెసా మొబలిజర్ తుమ్మ రమేష్,మాజీ సర్పంచ్ బుల్లెష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఉన్న విద్యాశాఖ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## టిఆర్పీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జిగా సీసా శ్రీధర్ గౌడ్



**లింగాల ఘణపురం ,జనగామ జూలై 10 (జనంసాక్షి):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగామ నియోజకవర్గ ఇంఛార్జి గా సీసా శ్రీధర్ గౌడ్ కు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్, జిల్లా అధ్యక్షుడు కట్ల సదానందంలు నియామక పత్రాన్ని సీసా శ్రీధర్ కి అందజేశారు. శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరుగగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికార దిశగా తీన్మార్ మల్లన్న ఏర్పాటు చేసిన రాజ్యాధికార పార్టీ జనగామ జిల్లాలో పటిష్టంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా జనగామ నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించిన శ్రీధర్ ను అభినందిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ధైర్యం నింపాలని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ సీసా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నా నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్రైవ్ అలైవ్ - రోడ్డు భద్రతపై అవగాహన



**వెంకటాపూర్(రామప్ప)జూలై10(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ సూచనల మేరకు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ములుగు పర్యవేక్షణలో శుక్రవారం రోజున వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్ టోల్ ప్లాజా వద్ద ఆర్రివ్ అలైవ్ – రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ , ములుగు సీఐ,వెంకటాపూర్ ఎస్ఐ పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు క్రింది సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ ధరించాలి. కారును నడిపే డ్రైవర్‌తో పాటు ఇతర ప్రయాణికులు కూడా తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదు. అతివేగంగా వాహనాలు నడపకుండా నిర్దేశిత వేగ పరిమితులను పాటించాలి. వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించరాదు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించరాదు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు. పాదచారులు జీబ్రా క్రాసింగ్‌ను వినియోగించి రహదారిని దాటాలి. వాహనం నడిపే ముందు దాని బ్రేకులు,లైట్లు, ఇతర భద్రతా పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించుకోవాలి. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను పోలీసులు శాలువాతో సన్మానించి అభినందించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని,వేగం కాదు... ప్రాణమే ముఖ్యం సురక్షితంగా వెళ్లండి,సురక్షితంగా చేరుకోండి (ఆర్రివ్ అలైవ్)" అనే సందేశాన్ని ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు,సిబ్బంది మరియు పలువురు వాహనదారులు పాల్గొన్నారు.

# చదువే మన జీవితాలను మార్చగల ఆయుధం

- స్వేరోస్ ఆధ్వర్యం లో జరిగిన ఇంటర్ టాపర్స్ సన్మాన కార్యక్రమంలో యంఈఓ బిక్షపతి
- ఇంటర్ విద్యార్థినిల కొరకు 2 వైట్ బోర్డ్ లు బహుకరించిన యంఈఓ



**పర్వతగిరి జులై 10 (జనంసాక్షి) :** స్వేరోస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్వతగిరి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం పర్వతగిరి లో ఇంటర్ లో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినిలకు సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిలుగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి మరియు పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కే నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాలను మార్చగల ఏకైక ఆయుధం చదివే అని ఎన్ని ఆటంకాలు ఎదురైనా అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని అన్నారు. స్వేరోస్ వరంగల్ జిల్లా నాయకులు గారే జయరాజ్ తేజస్విని లు మాట్లాడుతూ అమ్మాయిలు చదువులో ముందుండాలనీ అలాంటి వారికి ప్రోత్సాహకాన్ని అందించడంలో స్వేరో నెట్వర్క్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన నిక్ రెడీసీ క్యాడేట్ భార్గవి మాట్లాడుతూ ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలని, భయం విడాలని, క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటర్ మ్మెల్ట్ గ్రూప్ లో అత్యధిక మార్కులు సాధించిన కల్పన, వైష్ణవి, లాస్య లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థినిలకు అవసరమైన 6 వేల రూపాయల విలువగలిగిన రెండు వైట్ బోర్డులను పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి అందించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు కేజీబీవీ సీ ఆర్ టి లు సునీత శోభా రజిత , శిరీష్ ,స్వప్న విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రకృతికి నిలయం.. మన ఆదిలాబాద్

ప్రతిబింబిస్తున్నాయి. ప్రకృతి ప్రేమికులు, ఫోటోగ్రాఫర్లు, పక్షుల పరిశీలకులకు ఈ ప్రాంతం ఆకర్షణీయ కేంద్రంగా మారింది. గిరిజన సంస్కృతి ఆదిలాబాద్ ప్రత్యేకత. గోండులు, కొలాంలు, ప్రధాన్, నాయక్‌పోడ్ వంటి గిరిజన తెగలు తమ సంప్రదాయాలను నేటికీ కొనసాగిస్తున్నారు. వారి కళలు, ఆచారాలు, జానపద సంప్రదాయాలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. నాగోబా జాతర దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన గిరిజన పండుగ.

వ్యవసాయ రంగంలోనూ ఆదిలాబాద్ ముందంజలో ఉంది. వరి, పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, పసుపు వంటి పంటలు విస్తారంగా సాగు చేస్తున్నారు. సమృద్ధిగా కురిసే వర్షాలు రైతులకు వరంగా మారుతున్నాయి.

పర్యాటక అవకాశాలు మరింత అభివృద్ధి చెందితే ఆదిలాబాద్ జిల్లా రాష్ట్రంలో ప్రముఖ ఎకో–టూరిజం కేంద్రంగా ఎదిగే అవకాశం ఉంది. అయితే ప్రకృతి సంపదను కాపాడడం, అడవులను సంరక్షించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

ప్రకృతి అందాలను ఒడిసిపట్టుకున్న ఆదిలాబాద్ జిల్లా తెలంగాణకే కాదు, దేశానికే గర్వకారణం. ప్రకృతిని ప్రేమిస్తూ, పరిరక్షిస్తూ భావితరాలకు ఈ అమూల్యమైన సంపదను అందించడం మనందరి బాధ్యత. ప్రకృతి మనకు అందించిన అమూల్యమైన వరం ఆదిలాబాద్. ఈ సహజ సంపదను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ప్రకృతి పరిరక్షణలో ప్రజలు, అధికారులు కలిసి పనిచేస్తే "ప్రకృతికి నిలయం"గా ఆదిలాబాద్ తన ప్రత్యేకతను తరతరాలకు నిలబెట్టుకోగలదు

## సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

పాటిస్తూ పంట మార్పిడి పంటలు వేయాలని, నీటి తక్కువ వినియోగం తో పండించే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. భూగర్భ జలాలను ఇంకిపోకుండా ఉండేందుకు ఇంకుడు గుంతల ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ సభలను నిర్వహించి, పారదర్శకంగా ప్రణాళికలను రూపొందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేస్తే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి,జడ్పి సీఈఓ రామ్ రెడ్డి,నర్సంపేట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శృతి హర్షిత, ఆర్డీవో ఉమా రాణి, డిఆర్డిఓ నాగ పద్మజ, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు నోటు బుక్ పంపిణీ..

**పెద్దవంగర జులై 10(జనం సాక్షి) :** దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎం ఈ ఓ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో విద్యార్థులకు 30 స్కూల్ బ్యాగులు 30 జామెట్రీ బాక్సులు మరియు 150 నోట్ బుక్స్ 30 పవుచులు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్,మాట్లాడుతూ.. యూత్ ఫర్ సేవా వారి సేవలను కొనియాడుతూ పాఠశాలకు ఎంతో సహాయం చేశారని ఇదే విధమైన సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్, ఉపసర్పంచ్ అనపురం వినోద్, యూత్ పర్ సేవా సంస్థకు సంబంధించి అనిల్ చారి రాజకుమార్ నాగరాజు శ్రీకాంత్ ప్రవీణ్, యూత్ ఫర్ సేవా ఉపాధ్యాయులు రాజలింగం, శ్రీధర్ ,అంజయ్య, రమేష,కరుణ, సువర్ణ, సత్యం, గౌరీ శంకర్ ,సారయ్య, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు



## మంగపేట, మల్లూరు, కాటాపురం ప్రాంతాల్లో

# విద్యుత్ అంతరాయాల తగ్గింపుపై ప్రత్యేక దృష్టి

- ఏటూరునాగారం డివిజన్‌లో ఫీడర్ల పనితీరును సమీక్షించిన టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి
- సమస్యాత్మక ఫీడర్లపై 14 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశం



ములుగు ప్రతినిధి, జూలై 10(జనంసాక్షి) : టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి శుక్రవారం ములుగు సర్కిల్‌లోని ఏటూరునాగారం డివిజన్‌లో విస్తృతంగా పర్యటించి విద్యుత్ సరఫరా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించి వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఫీడర్ల పనితీరు, ట్రిప్పింగ్స్ పరిస్థితి, అటవీ ప్రాంతాల్లో లైన్ల భద్రత తదితర అంశాలపై ఆయన సమగ్రంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా 33 కేవీ, 11 కేవీ ఫీడర్లలో తరచూ సంభవిస్తున్న అంతరాయాలు, ట్రిప్పింగ్స్‌కు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని, వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయరహిత విద్యుత్ సరఫరా అందించే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా సీఎండీ ముందుగా 132/33 కేవీ కమలాపురం సబ్‌స్టేషన్‌ను సందర్శించి, అక్కడి నుంచి విద్యుత్ సరఫరా అయ్యే 33 కేవీ మంగపేట, మల్లూరు ఫీడర్లలో తరచూ చోటుచేసుకుంటున్న ట్రిప్పింగ్స్‌కు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక ఫీడర్లపై ప్రత్యేక దృష్టి సారించి, అంతరాయాల మూలకారణాలను గుర్తించి నివారణ చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే 132/33 కేవీ కమలాపురం నుంచి 33/11 కెవి మల్లూరు వరకు కొత్తగా వేసిన ఇంటర్ లింకింగ్ లైన్ ను పరిశీలించిన సీఎండీ వినియోగంలోకి తీసుకు రావాలని చెప్పారు. అనంతరం 33/11 కెవి మంగపేట సబ్‌స్టేషన్‌ను సందర్శించిన సీఎండీ అక్కడి లాగ్‌బుక్‌ను పరిశీలించి 11 కేవీ ఫీడర్లలో తరచూ సంభవిస్తున్న అంతరాయాలపై ఫీల్డ్ సిబ్బందితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పునరావృతమవుతున్న అంతరాయాలకు కారణమవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి 14 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, ఆ ప్రణాళికలో పేర్కొన్న పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని డీఈని ఆదేశించారు. అనంతరం 33/11 కెవి మల్లూరు సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన సీఎండీ అక్కడ కొనసాగుతున్న రియల్ టైం ఫీడర్ మానిటర్ పనుల పురోగతిని సమీక్షించారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను అత్యంత త్వరగా పూర్తి చేయాలని నిర్మాణ విభాగం డీఈకి సూచించారు. 33 కేవీ కాటాపురం ఫీడర్‌ను పరిశీలించిన సీఎండీ, 33/11 కెవి కాటాపురం సబ్‌స్టేషన్‌ను కూడా సందర్శించారు. కాటాపురం సబ్‌స్టేషన్ పరిధిలో 33 కేవీ, 11 కేవీ లైన్లలో తరచూ చోటుచేసుకుంటున్న ట్రిప్పింగ్స్‌ను తగ్గించేందుకు అవసరమైన ప్రాంతాల్లో కవర్డ్ కండక్టర్లు ఏర్పాటు చేసే పనులను చేపట్టాలని ఏడీఈ తాడ్వాయికు ఆదేశించారు. ముఖ్యంగా అటవీ, చెట్లతో నిండిన ప్రాంతాల్లో లైన్ అంతరాయాలను తగ్గించేందుకు ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరాలో అందించడం టీజీఎన్‌పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని, ఫీల్డ్ స్థాయిలో అధికారులు సమస్యాత్మక ఫీడర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, వినియోగదారులకు అంతరాయరహిత విద్యుత్ అందించే దిశగా వేగంగా చర్యలు చేపట్టాలని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎండీ వెంట ఎస్ఈ ఆపరేషన్ ములుగు బిక్షపతి, డీఈ టెక్నికల్ భాస్కర్, డీఈ ఆపరేషన్ ఏటూరునాగారం జె పురుషోత్తం, ఏడీఈ ఆపరేషన్ ఏటూరునాగారం బి ఉమారావు, ఏఈ ఆపరేషన్ కమలాపురం, ఏఈ ఆపరేషన్ ఏటూరునాగారం, ఏడీఈ తాడ్వాయి, ఏఈ కమర్షియల్ ములుగు రాజేష్, మహేందర్ రెడ్డితో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## బందుతో స్తంభించిన విద్యాసంస్థలు

గంగారం జూలై 10 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో త్వరగా సమస్యల పరిష్కారం కోరుతూ జరిపిన బంద్ జయప్రదం అయిందని పి డి ఎస్ యు ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు పూనెం రవికుమార్, కుర్సం సురేష్, శివ కుమార్లు అన్నారు.గంగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ హైస్కూల్ బహిష్కరించిన అనంతరం విద్యార్థుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలపై సవితి తల్లి ప్రేమ చూపుతోందని దీనికి నిరసనగా విద్యార్థి సంఘాలు ఐక్య ఉద్యమాలకు సిద్ధమైన అని అన్నారు. ఏజెన్సీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి తగిన నిధులను కేటాయించడం పూర్తిగా విఫలమైనారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ డిమాండ్ల పరిష్కారానికి పూనుకోకపోతే ఐక్య ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు చరణ్, మనోజ్,సన్నీ,రాజేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరిజన బాలుర బాలికల వసతి గృహంలో ఉచిత వైద్య శిబిరం



డాక్టర్ హరిణి

మహదేవపూర్, జూలై 10 (జనంసాక్షి) : అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారిణి హరిణి ఆధ్వర్యంలో మహదేవపూర్ గిరిజన బాలికల. బాలుర వసతి గృహంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి 35 మందికి మందులు పంపిణీ చేసినారు. అదేవిధంగా హ్యాండ్ వాష్ టెక్నిక్స్ ,వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు వర్షాకాలం సీజన్ ప్రారంభం కానున్నందున విద్యార్థులకు ముందస్తు అప్రమత్తంగా ఉండేందుకు తగు జాగ్రత్తల గురించి వివరించడం జరిగిందని వైద్యాధికారిణి తెలిపారు. ఈనెల 13 సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం యన్ డి డి సందర్భంగా ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బండజోలు మాత్రలు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అంగన్వాడి సెంటర్లో విద్యార్థులకు మింగించడం జరుగుతుందని డాక్టర్ హరిణి అన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ అడపరాజారమణయ్య, ఏఎన్ఎం ప్రేమలత,వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు శైలజా, రుద్ర, విద్యార్థులు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి

గూడూరు,జూలై10(జనంసాక్షి): సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఎంతో వరమని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు.మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతో శుక్రవారం గూడూరు మండలంలోని మూడు గుడిసెల తండాకు చెందిన అంగోత్ అనిత రూ. 23,500,తాళ్లపాటి తండాకు చెందిన కళ్యాణ్ రూ. 47000,భూపతిపేట గ్రామానికి చెందిన రాజు రూ. 27000,లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు.ఈసందర్భంగా కత్తి స్వామి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పేద ప్రజల వైద్య చికిత్స లు, ఇతర అత్యవసర అవసరాల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ సునావత్ రమేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న,గోపగాని యాదగిరి, బండెల అనిల్,నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా జరగాలి

క్షేత్రస్థాయిలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న



వరంగల్ ఎంజీఎం, జూలై 10(జనంసాక్షి): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వానికి తావు ఇవ్వొద్దని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు.శుక్రవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కాజీపేటలోని మార్కెట్, హనుమకొండలోని మేకలు, గొర్రెల వధశాల, హనుమకొండ ప్రెస్ క్లబ్ సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలోని పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా కాజీపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్, హనుమకొండ వధశాలల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకుని, పరిశుభ్రత ప్రమాణాలను నిరంతరం పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు పనుల పురోగతిని సమీక్షించిన కమిషనర్, పనులను మరింత వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన కమిషనర్, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పారిశుధ్య పనులు నిరంతరాయంగా కొనసాగిస్తూ రోగులు, వారి సహాయకులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ క్షేత్రస్థాయి పర్యటనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సీఎంహెచ్‌వో డా. రాజారెడ్డి, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు డా. గోపాల్‌రావు, ఎంహెచ్‌వో డా. రాజేష్, ఈఈ రవికుమార్, డీఈ సారంగం, ఏఈ హరికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దు

- తడి చెత్త సేకరణను 100 టన్నులకు పెంచాలి
- శానిటేషన్, అర్బన్ మలేరియా నివారణ చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న

వరంగల్ ఎంజీఎం,జూలై 10(జనంసాక్షి): నగర పరిశుభ్రతను అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి డివిజన్‌లో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, అర్బన్ మలేరియా విభాగ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.నగరంలోని ప్రధాన రహదారులు, బహిరంగ ప్రదేశాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అనధికారికంగా ఏర్పాటు చేసిన పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లను టౌన్ ప్లానింగ్, డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో వెంటనే తొలగించాలని సూచించారు.వాణిజ్య సంస్థలు తప్పనిసరిగా ట్విన్ బిన్స్ ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిపై జరిమానాలు విధించాలని ఆదేశించారు.

